
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
మంగళవారం
9 డిసెంబర్ 2025
పేజీలు : 08

# పొద్దంతా ప్రచారాలు.. రాత్రిపూట క్యాంపులు





## గ్రామాల్లో రాజకీయ వేడి

- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల మధ్య పోరు
- మెజారిటీ స్థానాలు కాంగ్రెస్ వైపే

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**
గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. పొద్దంతా ప్రచారాలు, రాత్రిపూట క్యాంపులు నిర్వహిస్తున్నారు. సర్పంచ్ పదవి ఛేజిక్కించుకునేందుకు అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. పార్టీలు బలపరిచిన అభ్యర్థుల గెలుపునకు అగ్రనేతలు బరిలోకి దిగి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. జిల్లాలోని తొలి విడత పోలింగ్ జరిగే గ్రామాల్లో ప్రచారాలు ముమ్మరంగా సాగుతున్నాయి. అధికారమే లక్ష్యంగా అభ్యర్థులు వినూత్న రీతిలో ప్రచారం చేస్తూ ఓటర్ల మనసు గెలుచుకునేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని వివిధ గ్రామాల్లో తామూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని వివిధ హామిలను ఇస్తూ ప్రచారంలో దూసుకెళ్తున్నారు.

**కాంగ్రెస్ వైపే ఓటర్లు మొగ్గు**

భూపాలపల్లి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచుల గెలుపు కోసం ప్రచారం చేశారు. గ్రామాల్లో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం, రేగొండ, గోరికొత్తపల్లి, మొగుళ్లపల్లి మిగతా 6లో..



### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం

## కలిసికట్టుగా పనిచేయాలి

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు


**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల విజయం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం బస్వరాజుపల్లి, పరశురామ్ పల్లి, ధర్మారావుపేట, వెంకటేశ్వర్లపల్లి, జంగుపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల విజయం కోసం పాత నాయకులు, కొత్త నాయకులు అని తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. రెండేళ్లలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులకు ఓట్లేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

# ఎన్నికల కోడ్‌కు తూట్లు

## యదేచ్ఛగా బెల్టు షాపులు

- ఏరులై పారుతున్న గుడుంబా
- పట్టించుకోని అబ్కారీ అధికారులు

**బెల్లంపల్లి, డిసెంబర్ 8, (జనంసాక్షి)**
ఎన్నికల కోడ్ ను బెల్టు షాపుల యజమానులు, గుడుంబా తయారీదారులు పట్టించుకోవడం లేదు. బెల్లంపల్లి నియోజకవర్గంలో యదేచ్చగా బెల్టు షాపులు నడుస్తున్నాయి. మరో వైపు గుడుంబా ఏరులై పారుతుంది. ఎన్నికల సీజన్ కావడంతో పోటీ చేసే అభ్యర్థులు తమ అనుచరులకు, ఓటర్లకు పంపిణీ చేయడానికి బెల్టు షాపుల్లో మద్యం, గుడుంబా ముందస్తుగా నిల్వ పెట్టుకున్నట్లు సమాచారం. ఎన్నికల కోడ్ ను ఖచ్చితంగా పాటించాల్సిన అబ్కారీ అధికారులు కనీసం బెల్టుషాపుల వైపు, గుడుంబా కేంద్రాల వైపు కన్నెత్తి చూడటం లేదనే ఆరోపణలు ఉన్నాయి. బెల్లంపల్లి నియోజకవర్గం కాసిపేట, తాండూర్, బెల్లంపల్లి, వేమనపల్లి, కన్నెపల్లి, బిమిని, నెన్నెల మండలాల్లో ఓవైపు బెల్టు షాపులు, మరో వైపు గుడుంబా ఏరులై పారుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని, కనీసం తనిఖీ కూడా చేపట్టడం లేదని పలువురు అభిప్రాయ పడుతున్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కిరాణా షాపులే బెల్టు షాపులుగా అవతారమెత్తాయి. మరికొన్ని కిరాణా షాపుల్లో గుడుంబా కూడా అందుబాటులో ఉండటం గమనార్హం. కేవలం కిరాణా షాపు నడిపితే అంతగా గిట్టుబాటు కావడం లేదని, అదే కిరాణా షాపులో మద్యం, గుడుంబా అమ్మకాలు సాగించి భారీగా లాభాలు పొందుతున్నారు. బెల్టు షాపుల్లో ఒక క్వార్టర్ బాటిల్ పై 20 రూపాయలు, బీర్ బాటిల్ పై 30 రూపాయలు అదనంగా వసూలు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. మరీ ఇంతలా డబ్బులు తీసుకుంటారా అంటే ఇది ఇంతే తీసుకుంటే తీసుకోండి లేకుంటే లేదు. ఎవరికి పిర్యాదు చేస్తారో చేసుకోండి అంటూ మద్యం ప్రియులకు నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారు. పల్లెల్లో బెల్టుషాపులు విచ్చలవిడిగా పుట్టుకు రావడంతో టీనేజి పిల్లల మొదలుకొని పెద్దల వరకు మద్యానికి బానిసై తమ మిగతా 6లో..



## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**బెల్లంపల్లి, డిసెంబర్ 8, (జనం సాక్షి)** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలంలో మం గళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడు తుం దని ఏఈ రాజన్న తెలిపారు. 33కేవీ కన్నెపల్లి ఫీడర్ మెయింటనెన్స్ పనులు చేపడుతున్నందున మధ్యాహ్నం 3 గంటల నుంచి 4 గంటల వరకు మండలంలోని నందులపల్లి, గనపూర్, జోగాపూర్, గొల్లపల్లి, మైలారం, మన్నెగూడెం, కర్జి జంగల్ పేట్, కోనంపేట్, కుశ్నపల్లి, బొప్పారం, నెన్నెల గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరా యానికి వినియో గదారులు సహకరించాలన్నారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు



**కాసిపేట డిసెంబర్ 08 (జనం సాక్షి )** కాసిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ మద్య నిర్మూ లనకు పోలీసులు ప్రత్యేక ద ృష్టి సారించారు సోమవారం ఎస్ఐ ఆంజనేయులు తమ సిబ్బందితో కలిసి లంబాడీతండా (కె) గ్రామ శివారులో గుడుంబా తయారీ, విక్రయాలపై విస్త ృత తనిఖీలు చేపట్టారు.స్థానిక సమాచారం ఆధారంగా గుట్టుచప్పుడు కాకుండా నడుస్తున్న ఒక గుడుంబా తయారీ కేంద్రాన్ని పోలీసులు గుర్తించి అక్కడే ఉన్న సుమారు 150 లీటర్ల బెల్లం పానకం, గుడుంబా తయారీ పరికరాలు, డ్రములు మరియు ఇతర సామగ్రిని ధ్వంసం చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ ఆంజనేయులు మాట్లాడుతూ అక్రమంగా మద్యాన్ని తయారు చేసి, విక్రయించే వారికి ఎలాంటి ఉపశమనం ఉండదు చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.తనిఖీల అనంతరం గ్రామస్థులతో మాట్లాడిన ఎస్ఐ గ్రామంలో ఎవరైనా గుడుంబా తయారీ లేదా విక్రయంలో పాల్గొనడం గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. గ్రామంపై నిరంతరం నిఘా కొనసాగుతుందని తెలిపారు .ప్రజలు కూడా అక్రమ మద్య నిర్మూలనలో భాగస్వామ్యమై గ్రామాన్ని సురక్షితంగా, ఆరోగ్యంగా ఉంచాలని పోలీసులు సూచించారు

## జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక




**బెల్లంపల్లి, డిసెంబర్ 8, (జనంసాక్షి)**జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు బెల్లంపల్లి జనని సెల్ేడిఫెన్స్ అకాడమీ విద్యార్థులు ఎంపికయ్యారు. కిక్ బాక్సింగ్ ఓపెన్ ఛాంపియన్ షిప్ మ్యూజికల్ ఫామ్ లో యు శరణ్య బంగారు పతకం. టీ అన్విత గాయత్రి బంగారు పతకం సాధించారు. వీరు ఫిబ్రవరిలో డిల్లీలో జరగబోయే ఓపెన్ నేషనల్ లెవెల్ ఛాంపియన్ షిప్ లో పాల్గొననున్నారు. అస్మిత ఖేలో ఇండియా లో మ్యూజికల్ ఫామ్ లో కర్నెకొండ వైష?వి బంగారు పతకం 32కేజీ పాయింట్ ఫైట్ విభాగంలో, ఎండీ తమన్నా బంగారు పతకం 37కేజీ లైట్ కాంటాక్ట్ విభాగంలో, ఎస్ రుచిత బంగారు పతకం, జె సిరివెన్నెల వెండి పతకం 42కేజీ పాయింట్ ఫైట్ విభాగంలో, షేక్ కరీష్మ కాంస్య పతకం 47కేజీ పాయింట్ ఫైట్ విభాగంలో, డి ప్రతీక కాంస్య పతకం 46కేజీ లైట్ కాంటాక్ట్ విభాగంలో, ఎండీ ఆయేషా కాంస్య పతకం 55కేజీ లైట్ కాంటాక్ట్ విభాగంలో, ఎండీ కరిష్మా కాంస్య పతకం సీనియర్ 50కేజీ పాయింట్ ఫైట్ విభాగంలో, జి. మానస బంగారు పతకం సాధించారు. బంగారు, వెండి పతకాలు సాధించిన విద్యార్థులు ఈ నెల 25నుండి మధ్యప్రదేశ్ లో జరగబోయే అస్మిత ఖేలో ఇండియా స్టేట్ సెలెక్షన్ లో పాల్గొంటారని జననీ సెల్ేడిఫెన్స్ కోచెస్ అంబాల శిరీష జయప్రసాద్ లు తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను జననీ సెల్ేడిఫెన్స్ అకాడమీ టెక్నికల్ డైరెక్టర్ ఆవుల రాజనర్సు, ప్రధాన కార్యదర్శి జడి సుప్రియ, కిక్ బాక్సింగ్ జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీలత అభినందించారు

## మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాదిని పరామర్శించిన నిర్మల్ కాంగ్రెస్ ఇంచార్జ్ శ్రీహరి రావు



**సారంగాపూర్, డిసెంబర్ 08(జనం సాక్షి)**నిర్మల్ జిల్లా సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది నానమ్మ వాజీద్బి ఇటీవల అనారోగ్యం కారణంగా కన్నుమూ శారు. ఈ విషయం తెలుసుకున్న నిర్మల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కూచారి శ్రీహరి రావు స్వర? గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వారితోపాటు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లోజు నరసయ్య, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్, ఎంబడి రాకేష్, అతీక్ అహ్మద్, కొట్టె శేఖర్, గాజుల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏట మధుకర్ మృతికి కారకులను వెంటనే అరెస్టు చేయాలి




**బెల్లంపల్లి, డిసెంబర్ 8, (జనంసాక్షి)**వేమనపల్లి మండలం బీజేపీ అధ్యక్షుడు ఏట మధుకర్ ఆత్మహత్యకు కారకులను వెంటనే అరెస్టు చేయాలని, లేకపోతే బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు, బెల్లంపల్లి ఏసీపీ కార్యాలయాలను ముట్టడిస్తామని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కోడి రమేష్ హెచ్చరించారు. బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో సోమవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే వినోద్ అనుచరులు రుద్రబట్ల సంతోష్, గాలి మధు, చింతకింద కమల వేధింపుల వల్లనే మధు ఆత్మహత్య చేసుకున్నాడని, ఈ విషయాన్ని మధు తన మరణ వాంగ్మూలంలో తెలిపాడని అన్నారు. ఇప్పటివరకూ నిందితుల్ని పోలీసులు అరెస్టు చేయలేదని విమర్శించారు. నిందితులు అధికార పార్టీకి చెందిన వారు కాబట్టే పోలీసులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ నిందితులను కాపాడుతున్నారని మండిపడ్డారు. బెల్లంపల్లి నియోజక వర్గంలో మొదటినుంచి రుద్రబట్ల సంతోష్ హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారన్నారు. గతంలో మాజీ ఎంపీపీ శివరామ్ హత్య వెనుక రుద్రబట్ల సంతోష్ హస్తం ఉందని ఆరోపించారు. అప్పుడు బెల్లంపల్లి ఎమ్మెల్యే చెన్నూరు ఎమ్మెల్యేగా, జిల్లా మంత్రిగా ఉన్నారన్నారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ మొదటి నుంచి హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారనీ తీవ్ర విమర్శలు చేశారు. నిందితులు పెట్టుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్ కోర్టు కొట్టివేసినా పోలీసులు నిందితుల్ని అరెస్టు చేయకుండా, వారికి కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైన పోలీసులు నిందితులను అరెస్టు చేసి చట్టాన్ని గౌరవించాలని హితవు పలికారు. ఈసమావేశంలో బీజేపీ జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్ , పట్టణ అధ్యక్షురాలు దార కళ్యాణి, నాయకులు సూరం సంపత్ కుమార్, కొంక సత్యనారాయణ, అంగిలి శేఖర్, గోమాస కమల, తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థులు నియామవళి పాటించాలి

### బెల్లంపల్లి రూరల్ సీఐ హనోక్



**బెల్లంపల్లి, డిసెంబర్ 8, (జనంసాక్షి)**పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల నియామవళిని పాటించాలని బెల్లంపల్లి రూరల్ సీఐ హనోక్ సూచించారు. సోమవారం ఆయన బెల్లంపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్ అభ్యర్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏరాజకీయ పార్టీ లేదా అభ్యర్థి కూడా ఉన్న వివక్షలను మరింత పెంచేలా, పరస్పర ద్వేషాన్ని స ృష్టించేలా లేదా విభిన్న కులాలు, మతాలు, సమాజాలు, లేదా భాషల మధ్య ఉద్రిక్తత కలిగించేల కార్యక్రమంలో పాల్గొనరాదన్నారు. ఓట్లు పొందడానికి మతం, సామూహిక భావాలు, కుల భావాలను ప్రస్తావించరాదన్నారు. దేవాలయాలు, మసీదులు, చర్చిలు మొదలైన ప్రార్థనా స్థలాలను ఎన్నికల ప్రచార వేదికలుగా ఉపయోగించరాదన్నారు. అభ్యర్థుల వ్యక్తిగత జీవితంపై, అది ప్రజా జీవితానికి సంబంధం లేని విషయమైతే, విమర్శలు చేయరాదన్నారు. నిర్ధారణ లేని విషయాలు లేదా సంఘటనల ఆధారంగా ఆరోపణలు చేయరాదన్నారు. రాజకీయ పార్టీపై చేసే విమర్శలు, ఆ పార్టీ విధానాలు, కార్యక్రమాలు, ముద్రకుడు, ప్రచురణకర్త పేరు, చిరునామా పేర్కొనకుండా ఏ పోస్టర్, పాంప్లెట్, లీఫ్‌లెట్, సర్క్యులర్ లేదా ప్రకటనను ముద్రించడం లేదా ప్రచురించడం చేయరాదన్నారు. అభ్యర్థి వ్యక్తిగత ప్రవర్తన లేదా వ్యక్తిత్వానికి సంబంధించిన, అసత్యమైన లేదా నిజం కాదని నమ్మబడే ప్రకటన లేదా వార్తను ప్రచురించడం ద్వారా అతని/ఆమె ఎన్నికల అవకాశాలను దెబ్బతీయడం చేయరాదన్నారు. మరో రాజకీయ పార్టీ లేదా అభ్యర్థి నిర్వహించిన ఏఎన్నికల సమావేశాన్ని అడ్డుకోవడం లేదా అంతరాయం కలిగించడం చేయరాదన్నారు. నిర్దేశించిన కాల వ్యవధిలో ప్రాసెషన్లు నిర్వహించాలని, ప్రజా సమావేశాలు పెట్టుకోవాలన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలలో పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందే ప్రచారం నిలిపి వేయాలన్నారు. ఓటర్లకు లంచం ఇవ్వడం లేదా ఏ రూపంలోనైనా బహుమతి ఆఫర్ చేయడం నేరం అన్నారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ఓట్లు అడగడం లేదా ప్రచారం చేయడం నిషేధం అన్నారు. పోలింగ్ కేంద్రానికి ఓటర్లను తీసుకువెళ్లడానికి లేదా తీసుకురావడానికి ఏ వాహనం లేదా రవాణా సదుపాయాన్ని ఉపయోగించరాదని అన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద లేదా సమీపంలో అల్లరి ప్రవర్తన చేయడం లేదా విధి నిర్వహణలో ఉన్న పోలింగ్ అధికారిని అడ్డుకోవడం నేరం అన్నారు. మరొకరి పేరుతో ఓటు వేయడానికి ప్రయత్నించడం లేదా వేషధారణ చేసి ఓటు వేసేందుకు ప్రయత్నించడం చేయరాదని అలా చేస్తే శిక్ష తప్పదని హెచ్చరించారు. ఎన్నికల నియామవళిని అనుసరించి చట్ట పరిధిలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలన్నారు. ఈసమావేశంలో ఎంపీడీఓ మహేందర్, తాళ్ల గురిజాల ఎస్సై రామక ృష?, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కలిసికట్టుగా గ్రామ పంచాయతీని అభివృద్ధి చేసుకుందాం :ఆడే గజేందర్



**నెరడిగొండ డిసెంబర్8(జనంసాక్షి):**స్థానిక సంస్థల ఎన్నికల ముందర నేరడిగొండ మండలంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ బిగ్ షాక్ తగిలింది.సోమవారం రోజున పట్టణంలోని మైనారిటీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి ఇంచార్జి ఆడే గజేందర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ అన్ని కులమతాలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ అని,అన్ని వర్గాల అభివ ృద్ధే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అన్నారు.నేరడిగొండ గ్రామ పంచాయతీ మరింత అభివ ృద్ధి చెందడానికి అందరూ ఒక్కటిగా కలిసి పనిచేయాలని కార్యకర్తలను పిలుపునిచ్చారు.చేరినవారిలో మొహమ్మద్ ఖాజా మహమ్మద్ పాషా షేక్ బాబా సయ్యద్ ఖదీర్ ఖాదర్ మాజర్ మొహమ్మద్ సోఫీ పషు మోయిజ్ ఇలియాస్ జాకీర్ సైపు సయ్యద్ సమీర్ ఇమ్రాన్ సమద్ మండల మైనారిటీ చైర్మన్ షేక్ వకీల్ ఆత్మ డైరెక్టర్ మునీర్ అహ్మద్ సీనియర్ నాయకులు కలీం సయ్యద్ అన్వర్ జహీర్ షేక్ తజముల్ యండి సద్దాం తోహీద్ తదితరులు చేరారు.

# జీ.పీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్



**వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 08(జనంసాక్షి):** గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది కేటాయింపులో మొదటి విడత 3వ ర్యాండమైజేషన్, రెండవ విడత 2వ ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు బాలమాయాదేవి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమక్షంలో సోమవారం నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ లో ఎన్నికల సంఘం నియమావళి ననుసరించి ఎన్నికల పి ఓ., ఓ.పీ.ఓ ల ర్యాండమైజేషన్ జరిగింది. ఈ ప్రక్రియను సాధారణ పరిశీలకులు శ్రీమతి బాలమాయాదేవి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా ఎన్నికల ఖర్చుల పరిశీలకులు సునయన చౌహాన్, నిశితంగా పరిశీలించారు. జిల్లాలోని మొదటి విడత లో పర్వతగిరి, వర్ధన్నపేట ,రాయపర్తి, రెండవ విడతలో గీసుగొండ, దుగ్గొండి, నల్లబెల్లి, సంగెం మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, పి.ఓ., ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు.స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. జిల్లాలోని మొదటి విడత లో గల 85 గ్రామ పంచాయతీలు 731 వార్డు స్థానాలకు, రెండవ విడత లో 114 గ్రామ పంచాయతీలు,984 వార్డులకు గాను ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ స్టాఫ్ కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులతో పాటు, పి.ఓ.,లను ఓ.పీ.ఓల ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించడం జరిగింది.ఇందులో మొదటి విడతలో 1975 లో పి.ఓ.877,ఓ పి.ఓ లు 1098 పోలింగ్ సిబ్బందిని, రెండవ విడతలో 2568 లో పి ఓ.1181లు,ఓ పి ఓ లు గా 1387 పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డీపీఓ కల్పన, డీఈవో రంగయ్య నాయుడు, ఆర్డబ్ల్యూఎస్ అధికారి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలకు సొంత భవనం నిర్మించాలి



**వరంగల్ ఎంజీఎం, డిసెంబర్ 8(జనంసాక్షి):**గురుకుల పాఠశాలలకు సొంత భవనం నిర్మించాలని సోమవారం రోజున డిఆర్ఓ విజయలక్ష్మి మేడం గారికి ఏ ఐ ఎఫ్ డి ఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఏ ఐ ఎఫ్ డీ ఎస్ జిల్లా కార్యదర్శి చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని అన్నారు మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలకు సొంత భవనం లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మరియు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను చూడడానికి వచ్చినప్పుడు కనీసం వారు కూర్చోవడానికి నీడ నిలవలేక ఎండలో బయట గేటు వద్ద నిలబడుతూ పడిగాపులు కాస్తున్న పరిస్థితి ఉన్నది. అంతేకాక విద్యార్థులకు కనీసం ఆడుకోవడానికి ఆటో స్థలం కూడా లేనందున పక్కన ఉన్నటువంటి ప్రైవేటు స్థలంలో ఆడుకుంటున్న పరిస్థితులు ఉన్నదే దీనివలన విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారని అన్నారు.అదేవిధంగా గురుకుల పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. విద్యార్థులకు చలికాలం కావున విద్యార్థులు చలికి వణుకుతున్నారని వారికి దుప్పట్లు పంపిణీ చేయాలని అన్నారు. మరియు వారికి వేడి వాటర్ ను అందించాలని కూడా వారు కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి మార్తా నాగరాజు విష?వర్ధన్, ఉపాధ్యక్షులు జిల్లా మహేష్పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలను సందర్శించిన జిల్లా జిఈసిఓ

**చెన్నారావుపేట, డిసెంబర్ 8(జనం సాక్షి):** రాష్ట్రస్థాయికి ఎంపికైన స్వఛ్ విద్యాలయ పాఠశాల కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని జిల్లా జెండర్ ఈక్వాలిటీ కోఆర్డినేటర్ ఫ్లోరెన్స్ సందర్శించారు. సోమవారం మండల విద్యాశాఖ అధికారిని బైరి సరళతో కలిసి సందర్శించి పరిశీలించారు. తరగతి గదులు, డైనింగ్ హాల్, డార్మెటరీ రూములు, స్టోర్ రూమ్స్, వాష్ రూమ్స్, గ్రౌండ్, పాఠశాల పరిసరాలను పరిశీలించి సంత ృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా పదవ తరగతి, ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షల్లో విద్యార్థులు 100 శాతం ఉత్తీర?త సాధించాలని సూచించారు. అలాగే ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని పరీక్షల సమయంలో ఉపాధ్యాయులందరూ కూడా అందుబాటులో ఉంటూ నాణ్యమైన విద్య అందేవిధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి, ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ సిబ్బంది, నాలుగవ తరగతి ఉద్యోగులు, విద్యార్థులు,పాల్గొన్నారు.



## కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ లో వార్షిక రక్షణ పక్షోత్సవాల కార్యక్రమం



**శ్రీరాంపూర్(జనంసాక్షి):**56వ వార్షిక రక్షణ పక్షోత్సవాలలో భాగంగా శ్రీరాంపూర్ ఏరియాలోని సింగరేణి కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ లో వార్షిక రక్షణ పక్షోత్సవాల కార్యక్రమాన్ని ఏరియా జిఎం శ్రీనివాస్,రక్షణ వారోత్సవాల ఇన్స్పెక్షన్ కమిటీ కన్వీనర్,బెల్లంపల్లి ఏరియా ఇంజనీర్ క ృష?మూర్తి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంపెనీ వ్యాప్తంగా ఉద్యోగుల రక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ,ప్రతి సంవత్సరం వార్షిక రక్షణ పక్షోత్సవాలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని,ఏరియాలోని కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ లో రక్షణ వారోత్సవాలలో పాల్గొనడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు సందర్భంగా నిర్వహించిన ట్రేడ్ మెన్ టెస్టులలో విజేతలుగా నిలిచిన, చెప్పిన పనిని సకాలంలో పూర్తి చేసిన ఉద్యోగిని,ఉద్యోగులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలను నాటారు.కమ్యూనికేషన్ సెల్ కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా,ఏరియా ఇంజనీర్ రమణ రావు,ఏరియా ు కుమార్,సిహెచ్పి సానిటరీ మేనేజర్ సుధీర్ కుమార్ ఝా,ఇన్చార్జ్ చంద్రలింగం,ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులు రక్షణ కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిక

## కండువా కప్పి ఆహ్వానించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**చెన్నారావుపేట, డిసెంబర్ 8(జనం సాక్షి):** మండలంలోని అమీనాబాద్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు మరాఠీ కరుణాకర్ కాంగ్రెస్ లో చేరాడు. సోమవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

## గోపాల్ నగర్ సర్పంచ్ అభ్యర్థి పూర్మ భార్గవి దయాకర్ రెడ్డి



**బచ్చన్నపేట డిసెంబర్ 8 ( జనం సాక్షి):** ఆశీర్వదించండి గోపాల్ నగర్ గ్రామాన్ని అభివ ృద్ధి చేస్తానని జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని గోపాల్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పూర్మ భార్గవి దయాకర్ రెడ్డి అన్నారు. సోమవారం గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తూ గ్రామ సమస్యలపై స్థానికంగా ఉంటూ అందరితో కలిసి సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తానని అలాంటి నన్ను కత్తెర గుర్తుకు ఓటు వేసి సర్పంచిగా గెలిపిస్తే గ్రామంలోని డ్రైనేజీ. త్రాగునీరు. వీధి లేచి తో పాటు కోతుల సమస్య కుక్కల బెడద పరిష్కరిస్తానని అని అన్నారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

## జిల్లా వైద్య అధికారి మధుసూదన్



**మహా ముత్తారం డిసెంబర్ 8(జనం సాక్షి)** మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య అధికారి మధుసూదన్ మహా ముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేశారు. హాస్పటల్లో గదులను పరిశీలించి, రికార్డులను పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. హాస్పిటల్ పరిస్థితిని డాక్టర్ సందీప్,డాక్టర్ దీప్తిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలోని పెగడపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పల్లె దవాఖానను పరిశీలించి,దవాఖానకు కావలసిన సదుపాయలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సందీప్ డాక్టర్ దీప్తి, డి డి ఎం మధుబాబు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపసర్పంచ్‌గా ఎన్నికైన నల్ల రవీందర్ రెడ్డి

**బచ్చన్నపేట డిసెంబరు 8 (జనం సాక్షి):** జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన నల్ల రవీందర్ రెడ్డి ఉపసర్పంచిగా ఎన్నికై నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా గెలుపుకు సహకరించిన సర్పంచ్ బొందుగుల వినోద్ కుమార్ రెడ్డికి వార్డు మెంబర్లకు గ్రామ ప్రజలకు క ృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. గ్రామ సమస్యల పరిష్కారానికి సర్పంచ్ తో పాటు వార్డు నెంబర్ తో కలిసి గ్రామ అభివ ృద్ధికి పనిచేస్తారని అన్నారు



# పెరిక కులాభివృద్ధికి కృషి

## రాష్ట్ర అధ్యక్షుడు గటిక విజయ్‌కుమార్



**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 8 (జనం సాక్షి**పెరిక కులాభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు తెలంగాణ పెరిక కుల సంఘం (766/2014) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గటిక విజయ్‌కుమార్ అన్నారు. వరంగల్‌లోని ఎమ్‌కే నాయుడు కన్వన్షన్ హాల్లో ఆదివారం జరిగిన పెరిక కుల వెబ్‌సైట్ ప్రారంభం, సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కోకాపేటలో రెండు ఎకరాల స్థలంలో తెలంగాణ పెరికకుల ఆత్మగౌరవ భవనం నిర్మాణం అవుతున్నదని, రాష్ట్రంలో మరే కుల సంఘం కూడా ఇప్పటివరకు ప్రభుత్వం కేటాయించిన స్థలంలో భవనం నిర్మించుకోలేదని, ఆ ఘనత పెరికకుల సంఘానికి దక్కుతున్నదని చెప్పారు. ఎల్బీనగర్ ప్రాంతంలో బాలికల కోసం ప్రత్యేక వసతిగృహం నిర్మిస్తున్నామని, పెరికకుల పరపతి సంఘం ఆధ్వర్యంలో నాలుగు కోట్ల రూపాయల టర్నోవర్తో ఆర్థిక సహాయ కార్యక్రమాలు అందిస్తున్నామని, పెరిక సంక్షేమ సమితి ద్వారా కోటి రూపాయల నిధితో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, 35 అనుబంధ సంఘాల ద్వారా రాష్ట్రంలోని ప్రతి పెరిక బిడ్డ ఆలనా పాలనా చూసే ప్రక్రియ ప్రారంభం అయిందన్నారు. ఈ సమావేశంలో పెరిక కుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మద్దాలింగయ్య , మాజీ అధ్యక్షు శ్రీరామ్ దయానంద్ , చింతం సదానందం, అల్లం నాగరాజు, బరుపాటి గోపి, బెడిద వీరన్న, నలివెల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. పెరిక కుల వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా అల్లం రాజేశ్ వర్మపెరిక కుల వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా అల్లం రాజేశ్ వర్మ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షుడు విజయ్‌కుమార్ ప్రకటించారు. రాష్ట్ర, జిల్లా పెరిక కుల నాయకులు, పెరిక కులస్థులు అల్లం రాజేశ్ వర్మను ఘనంగా సన్మానించారు.

# ప్రజల కష్టాల్లో పాలు పంచుకునే పార్టీ కాంగ్రెస్



**రాయపర్తి,డిసెంబర్08(జనం సాక్షి)**:ప్రజల కష్టాల్లో పాలు పంచుకునే పార్టీ కాంగ్రెస్ అని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు .మండలంలోని జయరాం తండా (కే),బురహన్ పల్లి,శివరామ పురం, వెంకటేశ్వరపల్లి, సన్నూర్, జయరాం తండా(ఎస్) ,కొండాపురం, జగన్నాధపల్లి,మైలారం,పన్యా నాయక్ తండా,కాట్రపల్లి గ్రామాలలో సోమవారం కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన సమావేశాలలో ఆమె మాట్లాడుతూ అధికారంలో పార్టీ బలపర్చిన అభ్యర్థులు గెలిస్తేనే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు.ఫ్రీ బస్ తో ఎంతో మందికి ప్రయోజనం జరుగుతుంద న్నారు.ఉచిత కరెంట్ తో ప్రయోజనం జరుగుతుందన్నారు.సన్న బియ్యం అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు.గ్రామాల అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తనన్నారు.గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయం అన్నారు.ఈ కార్యక్రమాలలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోతు అమ్యా నాయక్,మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,నాయకులు నంగునూరి ఖాజామియా, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి



**పరకాల, డిసెంబర్ 8 (జనం సాక్షి):**బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించడానికి ప్రతి గ్రామంలో సమగ్ర వ్యూహంతో ముందుకెళ్లాలని బిఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం రోజున పరకాల పట్టణంలో మండల పరిధిలోని గ్రామాల లో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ విజయపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుంకుమేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ చందుపట్ల సాయి తిరుపతి రెడ్డి, సీనియర్ నాయకులు అడప రాము దామర సాంబరాజు జ్యోతి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించండి

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి,డిసెంబర్ 08(జనంసాక్షి):**స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.రాయపర్తి మండలంలోని పెర్కవేడు,రాయపర్తి,తీర్మలాయపల్లి,కోండురు,కేశవపురం,ఆరేగుడెం ,కోలన్ పల్లి,బురాన్ పల్లి,కాట్రపల్లి గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపుకై ఇంటి ఇంటికి ప్రచారంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఇంటి ఇంటికి చేరవేయాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు.రైతులకు అన్యాయం చేసినది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వనివి అబద్ధపు హామీలని అన్నారు.బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల గుర్తులు గుర్తు వుంచుకొని ఓటు వేసి గెలిపించాలని కోరారు.గ్రామ పార్టీ ఇంచార్జీలు,గ్రామ నాయకుల, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి,మండల పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు,మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నర్సింహానాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు,తాజా,మాజీ ముఖ్య నాయకులు,గ్రామ ఇంచార్జీలు,ప్రజలు పాల్గొన్నారు.

# విత్తనాల బిల్లు విద్యుత్ బిల్లులను కేంద్రం ఉపసంహరించుకోవాలి




**వరంగల్ ఎంజీఎం,డిసెంబర్ 8(జనంసాక్షి):**కంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన విత్తనాల బిల్లు ,విద్యుత్ బిల్లు 25 లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం )జాతీయ కమిటీ బిల్లు ప్రతులను దగ్ధం చేయాలని ఇచ్చిన పిలుపుమేరకు ఈరోజు వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు సంఘాల నాయకులు, బిల్లు ప్రతులను దగ్ధం చేశారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న రైతులనుతొలగించి,భారతదేశ విత్తన సార్వభౌమత్వాన్ని కొన్ని బహుళజాతి,దేశీయ గుత్తాధిపతులకు అప్పగించాలనే ఆర్ఎస్ఎస్, బిజెపి,పెద్ద రాజకీయ ప్రాజెక్టులో విత్తన బిల్లు భాగం రైతుల హక్కులను,రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను హరించడం ద్వారా గుత్తాధిపతులు విత్తనాలను దోపిడీ చేసే ధరలను సులభతరం చేయడం ద్వారా రైతులను ,దోచుకోవడాన్ని వేగవంతం చేయడానికి అవసరమైన నిబంధనలు ఈ బిల్లులో ఉన్నాయని,విత్తనాల బిల్లు 2025 ముసాయిదా భారతదేశ నియంత్రణ నిర్మాణాన్ని పి పి వి ఎఫ్ ఆర్(మొక్క రకాలు,రైతుల హక్కులు రక్షణ) చట్టం- 2001 సి బి డి(జీవ వైవిధ్యంపై సమావేశం) కింద భారతదేశం యొక్క అంతర్జాతీయ నిబద్ధతలకు భిన్నంగా చేస్తుంది.విత్తన రంగంలో సమతుల్యతను పెద్ద కార్పొరేట్ లకు అనుకూలంగా మారుస్తుందన్నారు.2025 ముసాయిదా విద్యుత్ బిల్లు భారత విద్యుత్ వ్యవస్థను పెద్ద ఎత్తునప్రైవేటీకరణ,వాణిజ్యీకరణ,కేంద్రీకరణ కోసం రూపొందించబడింద రూపొందించబడిందని వారు ఆరోపించారు.ఇది అమలు చేస్తే దశాబ్దాలుగా నిర్మించిన సమగ్ర,సామాజికంగా నడిచే విద్యుత్ చట్టాన్ని కూల్చివేసి,విద్యుత్ పంపిణీ ఉత్పత్తి యొక్క అత్యంత లాభదాయక విభాగాలను ప్రైవేటు సంస్థలకుఅప్పగిస్తుంది.ప్రభుత్వ రంగం నష్టాలు,సామాజిక బాధ్యతలను భరించవలసి ఉంటుంది.క్రాస్-సబ్సిడీలను తొలగించడం వల్ల పేద,గ్రామీణ కుటుంబాలకు విద్యుత్ సుంకాలుపె రుగుతాయి,అసమానత పెరుగుతుంది.రైతులను మరింత ఇబ్బందుల్లోకి నెట్టివేస్తుంది.కార్పొరేట్ ప్రయోజనాలతో నడిచే ఈ చర్య ప్రజలకు,రైతు లకు,కార్మికులకు వ్యతిరేకం అన్నారు.ముసాయిదా విద్యుత్ బిల్లును రద్దు చేసే వరకు, వారు ఉద్యమిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ కే యం రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్, జిల్లా కన్వీనర్ లు రాచర్ల బాలరాజు, చిర్ర సూరి, సుధమల భాస్కర్, వల్లందాస్ కుమార్, ఐత నగేష్, మొగిలయ్య, మైదం పాణి, ఎండి అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా సర్పంచ్ ఎన్నికల ప్రచారం

**పరకాల, డిసెంబర్ 8 (జనం సాక్షి):** పరకాల నియోజకవర్గం పరకాల మండలం మల్లక్కపేట గ్రామంలో సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి దొమ్మటి కవిత తరఫున టీపీసీసీ మాజీ ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య ప్రచారంలో పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి కవిత ను సర్పంచ్ గా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా దొమ్మాటి సాంబయ్య మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం, మహిళల అభివృద్ధి కోసం కవిత ను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు బొచ్చు చందర్, ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మాజీ చైర్మన్ బొజ్జం రమేష్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించాలి

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రిజిస్టర్ కి వినతి పత్రం అందజేత



**హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 8 (జనం సాక్షి)** :ఎస్ ఎఫ్ సి విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు సోమవారం విద్యార్థులతో కలిసి కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ రామచంద్రం కి పరిపాలన భవనంలోనీ రిజిస్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ సెల్ఫ్ ఫైనాన్స్ విద్యార్థులు గత నెల రోజుల నుండి బయట ఉంటూ వారి సొంత డబ్బులతో కాలం గడుపుతున్నారన్నారు యూనివర్సిటీ హాస్టల్ అకౌంట్ కి డబ్బులు హాస్టల్ వసతి కోసం ఒక విద్యార్థి పదివేల నుండి 12,000 వరకు సెండ్ చేశారన్నారు గతంలో ఈ విషయంపై విసి కీ కూడా వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు ఈ విషయంపై యూనివర్సిటీ హాస్టల్ డైరెక్టర్ రాజ్ కుమార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అన్నారు తిప్పుతున్నారన్నారు వెంటనే విసి రిజిస్టర్ ఈ విషయంపై స్పందించి ఎస్ ఎఫ్ సి విద్యార్థులకు వెంటనే హాస్టల్ వసతి కల్పించాలన్నారు హాస్టల్ వసతి కల్పించని యెడల ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున పరిపాలన భవనాన్ని ముట్టడిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మల్లేష్ రాహుల్ సూరజ్ సాయి సాయికుమార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# క్షయ ఎయిడ్స్ రహిత జిల్లాగా మార్చుదాం




**వరంగల్ ఎంజీఎం, డిసెంబర్ 8(జనంసాక్షి):**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ డాక్టర్ బి సాంబశివరావు అధ్యక్షతలో నేడు ఎంజీఎం అకాడమిక్ హాల్ వరంగల్ నందు డిఎపిసిఓ యూనిట్ మరియు టీబి యూనిట్ వరంగల్ సిబ్బందితో సమన్వయ మీటింగ్ నిర్వహించడం జరిగినది.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ, టీబీ అలర్ట్ ఇండియా,డిఎపిసిఓ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవలు ఒకదానికి ఒకటి సంబంధము ఉన్నది.ఒక వ్యాధికి గురి అయిన వారు మరో వ్యాధికి గురి అయ్యే అవకాశాలు ఎక్కువగా నమోదు అవుతున్నాయి.కాబట్టి జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో క్షయ మరియు ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను గుర్తించడం పై అవగాహన మరియు చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.జిల్లా ఆస్పత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ప్రైవేట్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం తో క్షయ ఎయిడ్స్ రహిత జిల్లాగా మార్చుదాం అన్నారు.డాక్టర్ సూర్య ప్రకాష్ సీనియర్ వైద్యాధికారి మాట్లాడుతూ ఎయిడ్స్ క్షయ వ్యాధులకు ముందుగా తగిన పరీక్షలు చేయించుకొని డాక్టర్ల ఆదేశాల ప్రకారము క్రమము తప్పకుండా చికిత్సలు తీసుకున్నట్లయితే వ్యాధులు ఎక్కువ శాతం తగ్గే అవకాశం ఉంటుంది. కాబట్టి వ్యాధి లక్షణాలు ఉన్నవారు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకుని అవగాహన కల్పించుకొని, చికిత్సలు తీసుకోవాలని కోరారు. క్షయ వ్యాధి ఒక అంటువ్యాధి, దీని యొక్క లక్షణాలు రెండు వారాలకు మించి దగ్గు, నిరంతర జ్వరము, బరువు తగ్గిపోవడం, రాత్రి చెమటలు పట్టడం, ఆకలి లేకపోవడం, అలసట మరియు ఆడుకోవడానికి శక్తి లేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి అని తెలిపినారు. ఎయిడ్స్ వ్యాధి అపరిచితుల వ్యక్తులతో లైంగిక సంబంధాలు, కల్షితమైన సూదులు, రక్తమార్పిడి వలన వ్యాప్తి చెందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపినారు.డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ డిఎపిసిఓ యూనిట్, టీబి యూనిట్లు సమన్వయముతో పనిచేసే అన్ని జిల్లాలలో వ్యాధిగ్రస్తులు విస్తరించకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పైన అవగాహన కల్పించి తగిన చికిత్సలు అందించాలని కోరారు.డబ్ల్యూహెచ్వో కన్సల్టెంట్ డాక్టర్ బ్లేస్సి మాట్లాడుతూ టిబి ప్రివలెన్స్ రేట్ రోజురోజుకు అధికమవుతున్నది కాబట్టి ప్రజలంతా క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే వైద్య ఆరోగ్యశాఖ మరియు ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ సిబ్బంది సహాయంతో పరీక్షలు నిర్వహించుకోని, తగిన చికిత్సలు తీసుకోవాలని కోరారు. పెద్దలకు వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే త్వరగా గుర్తిస్తాము కానీ, చిన్నపిల్లలలో వ్యాధి లక్షణాలను గుర్తించడంలో కొంత ఆలస్యం జరగడం వలన చాలామంది పిల్లలు క్షయ వ్యాధితో మరణిస్తున్నారని తెలిపినారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ సూర్య ప్రకాష్ సీనియర్ వైద్యాధికారి ప్రోగ్రాం అధికారులు డాక్టర్ హిమబిందు, డాక్టర్ మోహన్ సింగ్ డిప్యూటీ డెమో అనిల్ కుమార్, క్షయ యూనిట్, డిఎపిసిఓ యూనిట్ నియంత్రణ సిబ్బంది, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల మార్గదర్శకాలు తప్పక పాటించాలి



**ములుగు,వెంకటాపూర్,డిసెంబర్08(జనం సాక్షి):**రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు డిసెంబర్ 14న సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో పోలింగ్ అధికారులు,సహాయ పోలింగ్ అధికారులకు (పీఓలు,ఏపీఓలు) సోమవారం జెడ్పిహెచ్ఎస్ మల్లంపల్లి, జెడ్పి హెచ్ఎస్ ములుగు,జెడ్పిహెచ్ఎస్ లలో వేరు వేరుగా ఎన్నికల నిర్వహణపై శిక్షణా తరగతులు నిర్వహించారు.ఈ శిక్షణా కేంద్రాలను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ సందర్శించి, ఎన్నికల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమ నిబంధనలు మరియు మార్గదర్శకాలను అధికారులు తప్పకుండా పాటించాలని ఆయన సూచించారు. నిష్పక్షపాతంగా ఎన్నికల ప్రక్రియ యొక్క నియమ నిబంధనలు క్షుణ?ంగా తెలుసుకుని, ఎలాంటి పక్షపాతం లేకుండా పారదర్శకంగా మరియు నిష్పక్షపాతంగా సేవలు అందించాలని ఆయన అధికారులకు సూచించారు. మూడు విడతలుగా జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రెండవ విడత పోలింగ్ ఈ నెల 14న జరగనుంది. ఈ పోలింగ్‌కు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరుకొని సదుపాయాలను పరిశీలించుకోవాలని, ఓటింగ్ కంపార్ట్ మెంట్, సిటింగ్ ఏర్పాట్లు తదితర వాటిని నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలన్నారు.బ్యాలెట్ పత్రాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని, పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన గుర్తులతో పాటు "నోటా" సింబల్ ను కూడా తప్పనిసరిగా సరిచూసుకోవాలని అన్నారు. ఎలాంటి గందరగోళానికి తావులేకుండా సజావుగా ఎన్నికల నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలని ఆయన అన్నారు.అనంతరం ఎంపిడిఓ వెంకటాపూర్ కార్యాలయం లో బ్యాలెట్ పేపర్ లను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ పరిశీలించారు. ఈ సందరేగా అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు.ఈ సందర్శనలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు,ఎంపిడిఓ లు, ఎంపిఓ లు, ఆర్ఓలు, ఏఆర్ఓలు, పిఓలు., ఏపిఓ లు తదితరులు పాల్గొన్నారు

# చైత్ర కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలి



**మరిపెడ డిసెంబర్ 8( జనంసాక్షి )**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గిరిపురం గ్రామపంచాయతీ శివారు ఇటుకల గడ్డ తండాకు చెందిన రైతు భూక్య రవీందర్, రేణుకల ఏకైక కూతురు భూక్య చైత్ర (4) చికిత్స పొందుతూ మృతి చెంది. కుటుంబ సభ్యులు వివరాల ప్రకారం ఇటుకలగడ్డ తండా గ్రామానికి చెందిన రైతు రవీందర్ రేణుకకు కూతురు చరిత్ర ఉన్నారు చైత్ర స్థానిక అంగన్వాడి కేంద్రంలో రెండవ తరగతి చదువుతున్నది. ఆడుతూ పాడుతూ ఉండే చైత్ర అంగన్వాడీ కేంద్రంలో కలుషిత ఆహారం తిని అనారోగ్యానికి గురి కావడంతో హాస్పటల్ కు తీసుకెళ్లారనీ. పరీక్షల అనంతరం ఆమె కిడ్నీలు, లివర్ పూర్తిగా డ్యామేజ్ అయినాయని డాక్టర్లు తెలిపారు. దీంతో మెరుగైన వైద్య చికిత్స కోసం చిన్నారిని హైదరాబాదులోని నీలోఫర్ దావఖానకు చేర్పించి గత రెండు రోజులుగా తమ శక్తికి మించి చికిత్స అందించారనీ. లేదని అంగన్వాడీలో నలుగురు తండావాసులు అంటున్నారు రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితిలో సుమారు మూడు లక్షల వరకు ఖర్చుపెట్టిన చిన్నారి ప్రాణం దక్కలేదని తల్లిదండ్రుల రోదన మిన్నంటాయి. ఎప్పుడు ఆడుతూ పాడుతూ తిరిగే చైత్ర చనిపోవడంతో గ్రామంలో విషాదఛయాలు అలుముకున్నాయి. ప్రభుత్వపరంగా చైత్ర కుటుంబ సభ్యులను ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

## కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ ఇచ్చి గెలిపించండి

## భూక్యా శ్రీదేవి శంకర్ నాయక్



**ములుగు/వెంకటాపూర్,డిసెంబర్08(జనం సాక్షి)**అధికార పార్టీ తోనే అభివ ృద్ధి సాధ్యమ వుతుందని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి భూక్యా శ్రీదేవి శంకర్ నాయక్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి భూక్యా శ్రీదేవి శంకర్ నాయక్ కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందరేగా మాట్లాడుతూ రైతు రుణమాఫీ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అన్నారు.అలాగే ఇచ్చిన హామీలు ఉచిత బస్సు,ఉచిత 200 యూనిట్ల కరెంట్ ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిందని అన్నారు. బడి కావాలన్నా,గుడి కావాలన్నా,రోడ్డు కావాలన్నా,ఏ ఇతర అభివ ృద్ధి కావాలన్నా, సంక్షేమ పథకాలు కావాలన్నా,అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకొవాలి. బిఆర్ఎస్ బలపరిచిన బిజెపి పార్టీకి ఓటు వేస్తే ఏం లాభం ఉంటుందో ఒక్కసారి గ్రామ ప్రజలు ఆలోచన చేయాలనీ గ్రామ ప్రజలను కోరారు.బీదవారి కష్టసుఖాలు తెలిసిన సర్పంచ్ అభ్యర్థి భూక్యా శ్రీదేవి శంకర్ నాయక్ కత్తెర గుర్తుకు ఓటేసి గ్రామ అభివ ృద్ధిలో పాలుపంచుకోవాలని గ్రామం ప్రజలను విన్నవించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు,నాయకులు, కార్యకర్తలు,వార్డు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## పరకాల ఏసిపి సతీష్ బాబు




**పరకాల, డిసెంబర్ 8 (జనం సాక్షి):** పరకాల డివిజన్ దామెర మండల పరిధిలోని మహాత్మ జ్యోతి రావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలలో సోమవారం రోజున విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కోసం ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పరకాల ఏసీబీ సతీష్ బాబు విద్యార్థులకు సైబర్ నేరాల గురించి వాటిని అరికట్టడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, టోల్ ఫ్రీ నెంబర్ 1930 ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఏసీపి పి. సదయ్యా, సి సి ఎస్ ఎస్ ఐ టి. గోపి, శాయంపేట సిఐ పి. రంజిత్ రావు, దామెర ఎస్సై కొంక అశోక్, ఎం జె పి ప్రిన్సిపాల్ డి. అనిత విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన




**నిర్మల్ బ్యూరో, డిసెంబర్08,(జనంసాక్షి)** లక్ష్మణ చందా పోలీస్ స్టేషన్ పరిధిలోని పీచర జెడ్పీ వాచ్ఎస్ పాఠశాలలో సోమ వారం డ్రగ్స్ దుష్పరిణా మాలు, సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్ నివారణ పై నిర్మల్ పోలీసుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా ఎస్పీ జి. జానకి షర్మిల ఆదేశాల మేరకు ఏ.హెచ్.టి.యు, షీ టీమ్, భరోసా సిబ్బంది విద్యార్థులకు మత్తు పదార్థాల ప్రమా దాలు, ఆన్లైన్ మోసాలు, ఫేక్ లింకులు, ఫిర్యాదు విధానం, షీ టీమ్ సేవలు గురించి వివరించారు.మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ భవిష్యత్తును నాశనం చేస్తాయి అని విద్యార్థులకు అవగాహన కల్పించారు.అనంతరం విద్యార్థులందరూ డ్రగ్స్‌ను వాడబోమని ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో ఇన్స్పెక్టర్ రవీందర్, ఎస్ఐ శ్రీనివాస్, ఎస్ఐ సుమాంజలి, భరోసా సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యపు ట్రాక్టర్ డ్రైవ్... నిండు ప్రాణాలు బలి

**సారంగాపూర్,డిసెంబర్8(జనం సాక్షి)** సారంగాపూర్ మండలంలో ఒరిస్సా రాష్ట్రానికి చెందిన చెందిన భానుమతి(30),వయస్సు ఆమె భర్త జగమంద్ నిర్లక్ష్యంగా ట్రాక్టర్ నడపడంతో మహిళ మ ృతి చెందిన సంఘటన చించోలి బి గ్రామంలో చోటుచేసుకుంది. కూలి నాలి చేసుకొని ఆదివారం సాయంత్రం బయలుదేరి సమయంలో ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంగా స్పీడ్ బ్రేకులు వేస్తూ నడపడంతో ట్రాక్టర్ పై నుండి మహిళ క్రింది పడి పడడంతో తలకు గాయమైంది వెంటనే నిర్మల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకు వెళ్లినప్పటికీ రక్తస్రావం ఎక్కువ కావడంతో మ ృతి చెందింది. ట్రాక్టర్ డ్రైవర్ ఆమె భర్త కావడంతో గ్రామస్తులు ఏం చేయలేక పోలీసులకు సమాచారం అందించారు ఎస్సై శ్రీకాంత్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు.

# కొప్పూరులో ఇద్దరు అభ్యర్థుల ఎన్నికల ప్రచారం హెూరా హెూరీ

- సర్పంచ్ బరిలో ఐదుగురు ప్రజాభిప్రాయాలు కీలకం..

**భీమదేవరపల్లి డిసెంబర్ 08(జనం సాక్షి)** : భీమదేవరపల్లి మండలంలోని కొప్పూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నిక రసవత్తరంగా మారింది.బరిలో ఐదుగురు అభ్యర్థులు నిలవడంతో గ్రామంలో రాజకీయ వాతావరణం ఉత్కంఠభరితంగా మారింది.యువత నుంచి అనుభవజ్ఞుల వరకు రంగంలోకి దిగడంతో ఎవరు ప్రజాభిమానం సంపాదిస్తారో? అనే చర్చకు గ్రామం వేదికగా మారింది.

**ఇద్దరు అభ్యర్థుల ఎజెండా అంశాలు..**

గ్రామంలో ఎదురు చూస్తున్న ప్రధాన సమస్యలు, తాగునీటి సరఫరా పారిశుధ్యం,డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, రహదారుల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు, రైతులకు మద్దతు చర్యలు, యువతకు ఉపాధి అవకాశాలు, ఈ అంశాలపైనే అభ్యర్థుల ప్రచార ప్రణాళికలు తిరుగుతున్నారు.

**ఈ ఇద్దరి మధ్య పోటీ ప్రచారం హెూరాహెూరీగా**

ఈ ఇద్దరి మధ్య పోటీ హెూరాహెూరీగా సాగుతుండగా ఇతర ముగ్గురు అభ్యర్థులు కూడా తమదైన శైలిలో మద్దతును చాటించడానికి శమిస్తున్నారు.అందరూ తామే సరైన ఎంపిక అంటూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు సాగిస్తున్న పరిస్థితి.. ప్రతిరోజూ వీధి వీధికి ప్రచారంతో గ్రామం హెూరెత్తుతోంది. పెద్దలు,మహిళలు, యువత ఎవరికి మొగ్గు చూపుతారనేది ప్రశ్నగా మారింది? ఎన్నికల రోజు చేరువవుతున్నకొద్దీ కొప్పూర్ రాజకీయాలు మరింత రసవత్తరంగా మారుతున్నాయి! ఓటింగ్ రోజునే- గెలుపు దిశలో ఎవరి జెండా ఎగురుతుందో తేలనుంది.

**ప్రజలే నా బలం సేవేనా ధర్మం : గద్ద కుమారస్వామి**



గద్ద కుమారస్వామి కత్తెర గుర్తుతో పోటీ చేస్తోన్న రోజు రోజుకీ ప్రచారం ఉపందుకుంటోంది. ఆయనకు గ్రామంలో మంచి రాజకీయ అనుభవం ఉంది. ప్రతి ఇంటికీ వెళ్లి,ప్రజల సమస్యలను తెలుసుకుంటూ మద్దతు కరువుకాకుండా ముందుకు సాగుతున్నారు. ప్రజలే నా బలం అని కుమారస్వామి స్పష్టం చేస్తూ తాగునీరు, రహదారులు పంటపొలాల సమస్యలు రైతు సంక్షేమం తన ప్రథమ ప్రాధాన్యాలు అన్న హామీ ఇస్తున్నారు. రైతు,కూలీలు ధైర్యం చేప్పుతున్నారు.గ్రామ ప్రజల్లో ఆయనకు ఉన్న అనుభవం పాత పని గుర్తింపులు ప్రధాన బలం కావొచ్చని అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

**సేవే నా ధర్మం : మండ సమ్మయ్య**



రోజురోజుకూ ప్రచారం ఉప్పొంగుతున్నట్లు కనిపిస్తోంది. మండ సమ్మయ్య పర్సు గుర్తుతో బరిలో. గ్రామ పెద్దలు మధ్యతరగతి కుటుంబాలకు చేరువగా ఉంటూ సంక్షేమం.. సేవే నా ధర్మం అంటూ ఓటర్లను ఆకట్టుకునేందుకు శ్రమిస్తున్నారు. ఆయనకు అనుభవం ప్రచారంలో ప్లస్‌గా మారుతోంది. గ్రామంలో ఈ ఇద్దరి ప్రచారం హెూరా హెూరీగా ముందుకు సాగుతూ ఎవరి తరపున గాలి వీచుతుందో అన్న ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇక మరో ముగ్గురు అభ్యర్థులు కూడా తమదైన శైలిలో ప్రచారాన్ని వేగవంతం చేస్తున్నారు. తమకూ సరిపోయే మద్దతు ఉందని గ్రామాభివృద్ధి దిశగా కృషి చేస్తామని వాదిస్తున్నారు. అంతా చివరికి ఓటరు తీర్పే నిర్ణయాత్మకమని భావిస్తున్నారు.

# వృద్ధుల జనన ధ్రువపత్రాల జారీలో వేగం పెంచాలి



- సబ్ కలెక్టర్‌ను కలిసి వినతి

**భైంసా డిసెంబర్ 08 (జనం సాక్షి)** : భైంసా పట్టణములోని వృద్ధులు, నిరక్షరాస్యులకు జనన ధ్రువపత్రాలు త్వరగా జారీ చేయాలంటూ సఫా బైతుల్ మాల్, జమియత్ అహ్లె హదీస్ బాధ్యులు భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్‌కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. సఫా బైతుల్ మాల్ భైంసా శాఖ అధ్యక్షుడు హాఫీజ్ మునీరుద్దీన్ ఆధ్వర్యంలో జమియత్ అహ్లె హదీస్ నాయకులతో కలిసి సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. 60, 70 ఏళ్లకు పైబడిన పలువురు వృద్ధులు రెండు నుండి మూడు నెలల క్రితం లేట్ రిజిస్ట్రేషన్ ఆఫ్ బర్త్ జనన ధ్రువపత్రాల కోసం దరఖాస్తు చేసినప్పటికీ ఇంకా సర్టిఫికెట్లు అందలేదని వారు విన్నవించారు. వీలైనంత త్వరగా వాటిని జారీ చేయాలని వారు కోరారు. దీనిపై స్పందించిన భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్‌కుమార్, ఈ సమస్యపై ఉన్నతాధికారులతో చర్చించి త్వరగా పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. గతంలో భైంసాలోని ఆర్డీఓ కార్యాలయం ద్వారా వృద్ధ, నిరక్షరాస్యులకు జనన ధ్రువపత్రాలు జారీ చేసిన విషయాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సఫా బైతుల్ మాల్ నాయకులు మౌలానా అబ్దుల్ ఖయూమ్ ,ముఫ్తీ ఇర్ఫాన్ , అబ్దుల్ రజాక్, షేక్ ఇర్ఫాన్, జమియత్ అహ్లె హదీస్ భైంసా నాయకులు అన్వర్, ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

# పొద్దంతా ప్రచారాలు.. రాత్రిపూట క్యాంపులు

మండలాల్లోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నిత్యం ప్రచారంలో పాల్గొంటున్నారు. గ్రామాల్లో ఏ సమస్య పరిష్కారం కావాలన్నా అది ప్రభుత్వంతో సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని, తద్వారా గ్రామాల అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు.

## ఎన్నికల కోడ్‌కు తూట్లు

బంగారు భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారు. పల్లెల్లో మద్యం గుడుంబా ఏరులై పారడం వల్ల పచ్చని సంసారాలు చిచ్చు పుట్టి గొడవలకు దారి తీస్తుంది. పల్లెల్లో ఇలా జరుగుతున్నప్పటికి సంబంధిత అధికారులు మాత్రం మనకెందుకులే అని మాములుగా తీసుకుంటున్నారని నియోజకవర్గ ప్రజలు ఆరోపిస్తున్నారు. కనీసం ఎన్నికల కోడ్ నేపథ్యంలో అయినా బెల్టు షాపులను, గుడుంబా కేంద్రాలను నియంత్రించాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

# బీఆర్ఎస్‌లో చేరిన సర్పంచ్ అభ్యర్థి



**ఆత్మకూరు, డిసెంబర్ 8 (జనంసాక్షి):** హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంథపెల్లి ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన మంథపెల్లి మిరియా తదితరులతో కలిసి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్‌కు స్వచ్ఛందంగా రాజీనామా చేశామని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి జరుగాలంటే బీఆర్ఎస్‌తోనే సాధ్యమని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో పదేండ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ పల్లెల అభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేశారని వెల్లడించారు.పార్టీలో చేరిన వారిలో మండల ప్రధాన కార్యదర్శి మంథపెల్లి ప్రసాద్,మిరియా,ఇందిరమ్మ కమిటీ సభ్యులు మంథపెల్లి సుధాకర్,యూత్ నాయకులు మంథపెల్లి వినోద్ కుమార్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**ఖానాపూర్ డిసెంబర్ 08 (జనం సాక్షి)** : మాజీ ఎమ్మెల్యే అజ్మీర రేఖ నాయక్ అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం అయ్యప్ప మాల ధరించిన ఎమ్మెల్యే రేఖా నాయక్ ఆలయానికి మొదటిసారిగా వచ్చి అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అర్చన చేసి ఆశీర్వచనాలు ఇచ్చారు. ఆమె వెంట గురుస్వాములు రాజారెడ్డి, మాసుల రాజేశ్వర్, అశోక్ లతోపాటు అయ్యప్ప స్వాములు, భక్తులు ఉన్నారు.

# వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాజు



**చెన్నారావుపేట, డిసెంబర్ 8(జనంసాక్షి):** తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ (ట్రెంగ) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మేకల రాజును నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు భూక్య కస్న సోమవారం తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న మహ్మద్ అంజద్ ఖాన్ తన వ్యక్తిగత కారణాల వల్ల గత కొద్దిరోజుల క్రితం రాజీనామా చేశారు. ఆయన స్థానంలో మేకల రాజును జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు ప్రకటించారు.

# బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకుడు

**నెరడిగొండ డిసెంబర్8(జనంసాక్షి):**మండలంలోని కొరిటికల్ గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ కీలక నేత బర్దవాల్ సంజు కాంగ్రెస్ పార్టీలో చేరారు.సోమవారం రోజున వారికి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ అధికార పార్టీ సర్పంచ్ అభ్యర్థిని గెలిపించుకొని,గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకుందామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ తిత్రే నారాయణ్ సింగ్ ఆత్మ డైరెక్టర్ అందు సింగ్ మండల కీలక నాయకులు సద్దాం తదితరులు ఉన్నారు.



# జాతీయస్థాయి కరాటేలో ప్రతిభ కనబరిచిన విస్డం చిన్నారులు



**పర్వతగిరి డిసెంబర్ 8 (జనం సాక్షి)** : సుమన్ షోటోకన్ స్పోర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో ఆదివారం రోజు ఖమ్మం జిల్లాలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో మండల కేంద్రంలోని విస్డం పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఈ జాతీయ స్థాయి పోటీలకు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ చత్తీస్ ఘడ్,మహారాష్ట్ర నుండి విద్యార్థులు హాజరు కాగా అకాడమీ చైర్మన్, సినీ నటుడు సుమన్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. జాతీయస్థాయి పోటీలలో విస్డం పాఠశాల నుండి పది మంది స్వర్ణ పథకం,తొమ్మిది మంది రజత పథకం, ఆరుగురు కాంస్య పథకం సాధించారు. విద్యార్థిని విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ దేవేందర్ మరియు డైరెక్టర్లు శ్రీనివాస్,సుధాకర్ లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దృఢమైన శరీరంలో దృఢమైన మనసు ఉంటుందని అన్న మహనీయుడు వివేకానంద మాటలను విద్యార్థులకు గుర్తు చేస్తూ, విద్యార్థిని విద్యార్థులలో క్రమశిక్షణ పెంచడానికి, ఆత్మస్థైర్యంగా నిలబడడానికి, శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండడానికి కరాటే దోహదపడుతుందని, కొన్ని సంవత్సరా లుగా విద్యార్థులకు పాఠశాలలో కరాటే నేర్పిస్తున్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ..

చెన్నారావుపేట, డిసెంబర్ 8 (జనం సాక్షి): మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు అబ్బదాసి భాస్కర్ తల్లి అబ్బదాసి సుశీల అనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం వరంగల్ జిల్లా పరిషత్ మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.అనంతరం పులయ్యబోడు తండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త భూక్య సూర్య తండ్రి భూక్య బిక్య ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకొని అతని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆమె వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి భూక్య రవీందర్, బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్, మొగిలి కేశవరెడ్డి, ఆంగోతు వీరాసింగ్, బోడ సమ్మ నాయక్, అమృతండ సర్పంచ్ అభ్యర్థి బోడ బద్రు, బోడ సంపత్, గుర్రం రవి, బానోత్ దేవ్ సింగ్, బండి రమేష్, మేడి సుధాకర్, మరాటి కట్టయ్య, బర్ల యాకయ్య పాల్గొన్నారు.

# ప్రభుత్వం అండతోనే గ్రామాల అభివృద్ధి

**పర్వతగిరి మండల పరిధిలో పలు గ్రామాల్లో మొదలైన గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం**



**పర్వతగిరి,డిసెంబర్ 8,(జనం సాక్షి) :** అభివృధి ప్రదాత ఎమ్మెల్యే నాగరాజు కి జన నీరాజనం పడుతున్న అన్ని గ్రామాల ప్రజలు మహిళా, రైతు, పేద వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపిన ఎమ్మెల్యే నాగరాజు వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని అనంతారం,గోపనపల్లి, వడ్లకొండ,రోళ్ళకల్లు, నారాయణపురం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపునకై వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రచారాన్ని నిర్వహించారు.తొలుత గ్రామాల్లోని ప్రజలు డప్పు చప్పుళ్ళు, కోలాటాలు, డీజే లతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని, గ్రామాల్లో ఓటు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకే ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.గత రెండు సంవత్సరాలుగా మనం చేసిన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రచార అస్త్రాలుగా ఉపయోగించుకొని ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించాలన్నారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై నమ్మకం కలిగిందన్నారు.సోనియా గాంధీ, రాహుల్ గాంధీ , మల్లిఖార్జున ఖర్గే నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలు, మహిళలకు ఉచిత బస్సు, 500లకే గ్యాస్, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, రెండు లక్షల రుణ మాఫీ, వరికి రూ.500 బోనస్, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరెంట్ వంటి పథకాలు చెప్పి ప్రజలను ఓట్లు అడగాలన్నారు.ఎర్ర'బల్లి' దయాకర్ రావు నీకు సినిమాల మీద ఉన్న సోకు ప్రజల మీద లేకనే ఐదేళ్లు అభివృధి చేయలే మనవరాలి వయస్సు ఉన్న అమ్మాయి మీద ఓడిపోయి చిన్న మెదడు చితికి అన్ని పిచ్చి పిచ్చి మాటలు కూస్తున్నావు తస్మాత్ జాగ్రత్త ఎర్ర బల్లి' ప్రజలు బుద్ధి చెప్పిన కూడా సిగ్గు లేకుండా ఇంకా మా సీఎం రేవంత్ రెడ్డి గారి మీద పిచ్చి కూతలు చూస్తున్నావు మేము కాదు ప్రజలే నీ నాలుక చీరేస్తారు. మనవరాలి వయస్సు ఉన్న అమ్మాయి మీద ఓడిపోయి చిన్న మెదడు చితికి అన్ని పిచ్చి పిచ్చి మాటలు కూస్తున్నావు తస్మాత్ జాగ్రత్త ఎర్ర బల్లి'.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల అనంతారం గ్రామ సర్పంచ్ గొర్రె లక్ష్మి – దేవేందర్, గోపనపల్లి గ్రామ సర్పంచ్ నాంపల్లి విజయ – అశోక్, వడ్లకొండ గ్రామ సర్పంచ్ అభ్యర్థి బిక్కు స్వర్ణలత– అనిల్ కుమార్,రోళ్ళకల్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నూనావత్ దేవి – మాంగ్యా, నారాయణపురం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మూడు జంపా నాయక్ ల గుర్తులకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## బెగులూర్‌లో అంగరంగ వైభవంగా మల్లికార్జున స్వామి బోనాల జాతర



**మహదేవపూర్ డిసెంబర్ 8 (జనంసాక్షి) :** బెగులూర్ గ్రా మంలో మల్లికా ర్జున స్వామి బోనాల పండుగ జాతర అంగరంగ వైభవం గా జరిగింది. మహదేవపూర్ మండలంలోని బెగులూర్ గ్రామంలో ప్రతి సంవత్సరము మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బోనాల జాతర అంగరంగ వైభవంగా జరుపుకోంటారు. సోమవారం రోజున మల్లికార్జున స్వామి వారి బోనాల జాతరకు గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై మల్లికార్జున స్వామివారికి బోనం సమర్పించి స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని పాడి పంటలు బాగా పండి కుటుంబమంతా ఆయుర్ ఆరోగ్యాలతో సుఖసంతోషలతో ఎల్లప్పుడూ ఉండాలని గ్రామ ప్రజలు భగవంతుని కోరినారు.

## ఉపాధి హామీపై సమీక్ష సమావేశం




**ఆత్మకూరు, డిసెంబర్ 8 (జనంసాక్షి):** ఆత్మకూరు మండలంలో 16 గ్రామ పంచాయతీలకు సంబంధించి 17వ విడత సామాజిక తనిఖీ నిర్వహించి ఎన్నికల నిబంధన అమలులో ఉన్నందున సోమవారం రోజు మండలంలో ని రైతు వేదికలోఇన్ హౌస్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా 16 గ్రామపంచాయతీలకు సంబంధించి 2024-2025 సంవత్సరానికి సంబంధించి జరిగిన 35 55 65 91 రూపాయల ఉపాధి హామీ పనులకు, పి ఆర్ ద్వారా చేపట్టిన 250 674 63 రూపాయల ఉపాధి హామీ పనులకు, ఎం ఓ ఎంబి కింద చేపట్టిన 826 805 రూపాయల పనులను సామాజిక తనిఖీ నిర్వహించి మండలంలో నిర్వహించిన సమావేశంలో చదివి వినిపించారు. ఇందులో భాగంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లు లపై 3558, టి ఏ లపై 2339, ఏ ఈ పి ఆర్ పై 1250 మొత్తం 7147 రూపాయలు రికవరికి ఆదేశించినట్లు తెలుపుతూ,పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంసీఎన్ఆర్ఇజిఎస్ నిబంధన మేరకు పనులు చేపించడం జరిగిందని, మీకు కేటాయించిన లేబర్ బడ్జెట్ పూర్తి స్థాయిలో అన్ని గ్రామ పంచాయతీలలో పనులు జరిగేలా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి,ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఏపీవో నరసింహారెడ్డి, క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ పుష్పలత, ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఏపీవో రాజిరెడ్డి, డి టి సి శ్రీధర్, ఈసీ రాము, ఎస్ టి యం అజయ్, ఎస్ఆర్పి రంజిత్, డిఆర్పీలు, టిఏలు, కార్యదర్శులు, సీవోలు ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో మానసిక వికాసాన్ని పెంపొందించేందుకు కృషిచేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



**హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 8 (జనం సాక్షి) :** హనుమకొండ జిల్లాలో ప్రభుత్వ, గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో మానసిక వికాసాన్ని పెంపొందించేందుకు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు,సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో స్టూడెంట్ వెల్ నెస్ కార్యక్రమం పై వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమన్వయ సమావేశం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు విద్యార్థుల్లో మానసిక వికాసం, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించే అంశాలను గురించి చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులలో మానసిక స్థైర్యాన్ని , ఆహార శైలి, అలవాట్లు, సురక్షిత వాతావరణం కల్పించాలని, విద్యా సంస్థల్లో విద్యార్థుల మానసిక వికాసం పెంపొందించేందుకు నిపుణులతో ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించాలన్నారు. విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంపొందించే అంశాలను తెలియజేసెలా మెడికల్ ఆఫీసర్స్, పాఠశాలలు, గురుకులాల విద్యాలయాల నుండి ఒక్కో ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి గోపాల్, డిటిడివో ప్రేమకళ, సాంఘిక సంక్షేమ శాఖ డిడి నిర్మల, జిల్లా మైనార్టీ సంక్షేమఅధికారి గౌస్ హైదర్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్,, గురుకుల విద్యాలయాల డిసిఓలు ఉమా మహేశ్వరి, ప్రసాద్, సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రహసిత్, ఆర్సీఓ రాజ్ కుమార్, ఏఎంవో సుదర్శన్ రెడ్డి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కజాంపురం దామోదర్,ఇతర అధికారులతో పాటు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్న బిజెపి

- దొంగ ఓట్ల తోనే అధికారంలోకి బిజెపి
- రాజ్యాంగ పరిరక్షణకు రాహుల్ గాంధీ పోరాటం
- పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్
- పరకాలలో ఓటు చోరీ పై సంతకాల సేకరణ

**పరకాల, డిసెంబర్ 8 (జనం సాక్షి):** రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ పార్టీ పిలుపులో భాగంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఓటు చోరీ పై సోమవారం రోజున పరకాల పట్టణంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గుజరాత్, బీహార్ ,హర్యానాలో ఓటు చోరీకి పాల్పడిందని, దీనిని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ నిరూపించారని తెలిపారు. ఓటు చోరీతో బిజెపి పార్టీ రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్య వ్యవస్థలను నాశనం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎం డి రంజాన్ అలీ,ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, ఒంటరి శ్రావణ్ కుమార్,దుబాసి వెంకటస్వామి,మార్క రఘుపతి గౌడ్, మడికొండ సంపత్, మడికొండ శీను,దార్న వేణుగోపాల్, బొమ్మకంటి చంద్రమౌళి, జాఫర్, బొచ్చు బాబు, దుప్పటి సాంబశివుడు, గడ్డం శివకుమార్ మడికొండ చెంగల్, గొట్ట రమేష్, లాడే శ్రీకాంత్, బొచ్చు ఆనంత్,ఒంటేరు వరుణ్, దొమ్మటి బాబురావు, ఏక బొబ్బిలి, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



**నడికూడ, డిసెంబర్ 8 (జనం సాక్షి):** గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా జరగడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ అన్నారు. సోమవారం రోజున దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామంలో నాకాబంది నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలను తనిఖీ చేశారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దామెర ఎస్సై కొంక అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో అపోహలు, రెచ్చగొట్టే పోస్టులకు దూరంగా ఉండాలి

**వంగర ఎస్సై దివ్య..**



**భీమదేవరపల్లి, డిసెంబర్ 08(జనం సాక్షి (జనం సాక్షి) :** వంగర పోలీస్ స్టేషన్లో పరిధిలో ఎన్నికల సమయంలో ఓటర్లను రెచ్చగొట్టే పోస్టులు సందేశాలు లేదా ఎవరినైనా లక్ష్యంగా చేసుకుని అనుచిత వ్యాఖ్యలు చేయడం చట్టవిరుద్ధం. వాట్సాప్ గ్రూపులు సహా అన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌లు మా పర్యవేక్షణలోనే ఉంటాయని ఎస్సై దివ్య హెచ్చరించారు. ఓటర్లు భయపడకుండా ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకుని తప్పక ఓటు వేయాలని ఆమె సూచించారు. ఎన్నికల శాంతి భద్రతలకు భంగం కలిగించే వారు ఎవరైనా తగిన చట్టపరమైన చర్యలు తప్పవు. ప్రజలు ఎటువంటి అపోహలకు గురికాకుండా చట్టాన్ని గౌరవిస్తూ ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములవ్వాలి అని ఎస్సై స్పష్టం చేశారు.